క్లుప్తంగా

రూ.5లక్షలు మంజూరు



జగ్గయ్యపేట అర్బన్:మండలంలోని గౌరవరం గ్రామానికి చెందిన చివటం సీతారాములు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా, ఆయన కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ.5లక్షలు మంజూరయ్యాయి. బీమా నగదు మంజూరుపత్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్‌తో కలిసి శుక్రవారం స్థానిక బి-కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. తన భర్త మృతిచెందిన 15 రోజుల్లోనే వైఎస్సార్ బీమా ద్వారా రూ.5 లక్షలు ఇప్పించి తమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ఉదయభానుకు మృతుని భార్య కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ సొసైటీ అధ్యక్షులు అన్నాబత్తుల శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు బాలసైదా, నాయకులు బూతుకూరి అప్పిరెడ్డి, సచివాలయ కన్వీనర్ మందడపు జగదీష్, గుడి కందుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బతుకమ్మకు పూజలు



జగ్గయ్యపేట అర్బన్: శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా స్థానిక బతుకమ్మ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలు పట్టణంలోని పలు దేవాలయాల్లో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలను శుక్రవారం రాత్రి స్థానిక శ్రీచెన్నకేశవస్వామి వారి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో తయారుచేసిన బతుకమ్మలతో మహిళలు, బతుకమ్మ కమిటీ సభ్యులు పూజలు చేశారు. అభివృద్ధి కమిటీ ప్రతినిధులు అనంతరాజా, తులసి సుబ్బారావు, యర్రా శ్రీనివాసరావు, నోముల శివకుమార్, చక్కా సుధాకర్, కేతవరపు వెంకట్, మహిళలు పాల్గొన్నారు.

మధిరకు తరలివెళ్తున్న ఉల్లిపాయలు



నందిగామ: నందిగామ ప్రాంతంలోని కొందరు హోల్‌సేల్ ఉల్లిపాయల వ్యాపారులు ఉల్లిపాయలకు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. స్థానికంగా విక్రయాలు తగ్గించి, పొరుగు రాష్ట్రం తెలంగాణకు చెందిన మధిర ప్రాంతానికి ఉల్లిపాయలను రవాణా చేస్తున్నారు. దీంతో ఉల్లిపాయల ధరలు పెరుగుతుండటంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

మేలైన సేద్య పద్ధతులను పాటించాలి

జి.కొండూరు: రైతుస్థాయిలో విత్తనోత్పత్తి చేస్తున్న రైతులు మేలైన సేద్య పద్ధతులను పాటించడం వల్లన నాణ్యమైన విత్తనాలను పొందవచ్చని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ మోనీషా అన్నారు. మండలంలోని చెవుటూరు రైతు భరోసా కేంద్రంలో విత్తనోత్పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ రాంకుమార్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

తిరువూరు: మండలంలోని కొమ్మిరెడ్డిపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల విజిలెన్స్ అధికారులు శుక్రవారం స్వాధీనపరచుకున్నారు. గ్రామంలోని చాట్ల సుమతి నివాసంలో 40 బస్తాలలో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమైనట్లు పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు శ్వేత తెలిపారు. విజిలెన్స్ ఎస్సై నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నామట్టి-నాదేశం కార్యక్రమం ప్రారంభం



కోకిలంపాడు(తిరువూరురూరల్): ఆజాదీ కీ అమృత మహోత్సవంలో భాగంగా తిరువూరు మండలంలోని కోకిలంపాడులో నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో నా మట్టి-నాదేశం కార్యక్రమం ప్రారంభమైంది. ఎమ్మెల్యే రక్షణనిధి మట్టి సేకరణతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తిరువూరు, ఏకొండూరు, విస్సన్నపేట మండలాల్లోని అన్ని గ్రామాల్లో సేకరించిన మట్టిని ఢిల్లీకి పంపనున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి రాము తెలిపారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సరస్వతీ నమస్తుభ్యం



పెనుగంచిప్రోలులో శ్రీసరస్వతీదేవి అలంకరణలో..



కంచికచర్ల వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో



కంచికచర్ల పాత శివాలయంలో అమ్మవారు



వత్సవాయిలోని తూర్పుబజారులో అమ్మవారు



పేట శ్రీకనకదుర్గ ఆలయంలో శ్రీసరస్వతీదేవి అలంకరణలో



నందిగామలో సరస్వతీదేవిగా కొలువుదీరిన శుకశ్యామలాంబ అమ్మవారు



జగ్గయ్యపేటలో శ్రీకనకదుర్గ ఆలయంలో హోమం చేస్తున్న భక్తులు

నందిగామ: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలల్లో భాగంగా అమ్మవారు శుక్రవారం సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని కన్యకపరమేశ్వరి, శుక శ్యామలాంబ, మరిడి మహాలక్ష్మి, అంబారుపేటలో వేంచేసియున్న శ్రీసత్యమ్మ, పల్లగిరి గట్టుపైగల త్రిశక్తి పీఠంలోని కనకదుర్గ అమ్మవార్లు సరస్వతీదేవిగా కొలువుదీరారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చనలు చేశారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సరస్వతీ నమస్తుభ్యం అంటూ మొక్కులు చెల్లించుకున్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: మూలానక్షత్రం రోజున శుక్రవారం పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. తూర్పుబజారులో ఏర్పాటు చేసిన నవరాత్రుల పందిరిలో అమ్మవారు శ్రీసరస్వతీదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో ఉత్సవాల్లో భాగంగా శ్రీసరస్వతీ పూజ, కుంకుమ పూజ చేశారు. చిన్నారులకు పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ఏఈఓ తిరుమలేశ్వరరావు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించారు.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల : అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారు సరస్వతీదేవిగా కొలువుదీరారు. పట్టణంలోని జుజ్జూరు రోడ్డులో విశ్వశాంతి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి భక్తులు విశేష పూజలు చేశారు. గండేపల్లిలో కాటా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి భక్తులు, మాలాధారులు ప్రత్యేక పూజలు చేశారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు చదువులతల్లి సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వత్సవాయి, మక్కపేట, చిట్యేల, లింగాల, పోలంపల్లి, దబ్బాకుపల్లి, కంభంపాడు, భీమవరం మంగొల్లు గ్రామాలోని ఆలయాలు, మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

జగ్గయ్యపేటలో..

జగ్గయ్యపేట:దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సరస్వతీదేవి అలంకారంలో దుర్గమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అనుమంచిపల్లి, షేర్‌మహ్మద్‌పేట, జయంతిపురం, గౌరవరం, బలుసుపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలకు అర్చకులు సరస్వతీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వేదాద్రిలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద చండీయాగం చేశారు. పట్టణంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలోని అమ్మవారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

జగ్గయ్యపేట అర్బన్: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆరోరోజైన శుక్రవారం అమ్మవారి జన్మనక్షత్రమైన మూలనక్షత్రాన్ని పురస్కరించుకుని ఆయా ఆలయాల్లో అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పేటలోని నకాశిబజారులోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయం, కనకదుర్గ ఆలయం, అద్దాలబజారులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయంలో సామూహిక అక్షరభ్యాసం, చండీహోమం నిర్వహించారు. శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం, శ్రీదుర్గామల్లేశ్వర స్వామి ఆలయం, శాంతినగర్‌లోని శ్రీకలకత్తా కాళి మాత ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు చేశారు. చెరువుబజారులోని శ్రీరేణుకాపరమేశ్వరి అమ్మవారు శ్రీమహాలక్ష్మిగా భక్తులకు దర్శనమివ్వగా, శ్రీసోమవంశ సహస్రార్జున క్షత్రియ(ఖత్రి) సమాజ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.



అల్లూరు సీతారామాలయంలో సరస్వతీదేవిగా అమ్మవారు



శాంతినగర్‌లోని శ్రీకాళిమాత ఆలయంలో అమ్మవారు



దుర్గాపురంలో శ్రీసరస్వతీదేవిగా అమ్మవారు



పేట వీరబ్రహ్మేంద్రస్వామివారి ఆలయంలో

సీఎంఆర్‌ఎఫ్‌తో ఆర్థిక భరోసా



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: వైద్యఖర్చుల భారం నిరుపేదలపై పడకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.5.38లక్షల విలువగల చెక్కులను శుక్రవారం ఆయన లబ్ధిదారులకు తన కార్యాలయంలో పంపిణీ చేశారు. నందిగామ నియోజకవర్గంలో ఇప్పటివరకు 409మందికి రూ.2.19కోట్లను సీఎంఆర్‌ఎఫ్ కింద అందజేసినట్లు చెప్పారు.

బీమా మంజూరుపత్రం అందజేత..

కంచికచర్ల మండలం వేములపల్లి గ్రామానికి చెందిన ఉప్పెల్లి జీవరత్నం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో వైఎస్సార్ బీమా పథకం కింద రూ.5లక్షలు మంజూరు చేయగా, బీమా మంజూరుపత్రాలను ఎమ్మెల్యే జగన్‌మోహనరావు బాధితకుటుంబానికి అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, నాయకులు వైఎస్‌ఎన్ ప్రసాద్, కందుల నాగేశ్వరరావు, పరిటాల రాము, షేక్ జానీ, విశ్వనాథపల్లి కృపారావు, శాఖమూరి వెంకటకుమారి, నల్లాని సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లు వేస్తే చర్యలు

అనుమంచిపల్లి(జగ్గయ్యపేట): సీఆర్‌డీఏ అనుమతి లేకుండా అక్రమంగా లేఅవుట్లు వేస్తే చర్యలు తీసుకుంటామని సీఆర్‌డీఏ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ ఆదిత్య హెచ్చరించారు. అనుమంచిపల్లి వ్యవసాయభూముల్లో కొందరు నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్లు వేశారంటూ ఫిర్యాదులు అందడంపై శుక్రవారం ఆయన ఆయా లేఅవుట్లను పరిశీలించారు. అనధికారికంగా లేఅవుట్లు ఏర్పాటు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ మేలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్



హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

జగ్గయ్యపేట అర్బన్ : జగనన్న నాలుగేళ్ల పాలనలో పార్టీలకతీతంగా ప్రతి ఇంటికి లక్ష నుంచి ఏడెనిమిది లక్షల వరకు లబ్ధిచేకూరడంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజలు ఎంతో అభిమానాన్ని చూపిస్తున్నారని వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పేర్కొన్నారు. ప్రజల అభిమానాన్ని ఓట్లరూపంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఆయన సూచించారు. స్థానిక కోదాడ రోడ్‌లోని బి-కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అధ్యక్షతన శుక్రవారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా మర్రి రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య హాజరయ్యారు. మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఆ పార్టీ వారికే పథకాలను అందించగా, సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ అందించి మేలు చేశారని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఎవరెవరికి ఎంత లబ్ధి చేకూరిందో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసి జగ్గయ్యపేటలో సామినేని ఉదయభానును మంచి మెజార్టీతో గెలిపించాలని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు పనిచేయాలని కోరారు.

టీడీపీ వారి గుండెల్లో రైళ్లు...



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

ప్రభుత్వ విప్ ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేటతో పాటు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఇక్కడ తెలుగు దేశం వారిగుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. దీంతో కోర్టులో కేసులు వేస్తూ అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తున్నారని విమర్శించారు. ఎవరెన్ని ఆటంకాలు కల్పించినప్పటికీ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత జగ్గయ్యపేటలో ఎంత అభివృద్ధి జరిగిందో, అంతకు ముందు ఎలా ఉందో ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. పట్టణంలో ప్రభుత్వాస్పత్రిని 30నుంచి 50 పడకలకు పెంచడంతోపాటు రూ.3కోట్లతో ఆధునీకరణ, మరో రెండు అర్బన్ హెల్త్ సెంటర్లు, రూ.14కోట్లతో చిల్లకల్లు-జగ్గయ్యపేట మధ్య నాలుగు లేన్ల రోడ్డు, రూ.5 కోట్లతో చెరువు అభివృద్ధి పనులు, రూ.75లక్షలతో షాదీఖానా నిర్మాణం, రూ.1కోటితో హైవే బస్టాండ్ నిర్మాణంతోపాటు నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనుల చేపట్టినట్లు వివరించారు. కేంద్ర రైల్వేమంత్రి, రైల్వే బోర్డు చైర్మన్‌తో మాట్లాడి పేట ప్రజల చిరకాల వాంఛ అయిన ప్యాసింజర్ రైలును మరొక మరోనెలల్లో వచ్చేలా కృషిచేసినట్లు చెప్పారు. అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, పార్టీ రాష్ట సీనియర్ నాయకుడు వేల్పుల రవికుమార్, పార్టీ పట్టణ, మూడు మండలాల అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, మండవ శ్రీనివాసగౌడ్, కనకపూడి భాస్కరరావు, గుత్తా శంకర్, రేఖ వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంపత విజిత, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి జుబేర్, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, ఎంపీపీలు మార్కపూడి గాంధీ, కొలుసు రమాదేవి, జెడ్‌పీటీసీ సభ్యులు ఊట్ల నాగమణి, యేసుపోగు దేవమణి, గాదెల వెంకటేశ్వర్లు(బాబు), సచివాలయాల కన్వీనర్లు తుమ్మేపల్లి నరేంద్ర, షాబుద్దీన్, లేళ్ల నాగేందర్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల మహిళా అధ్యక్షులు ముసినిరాజ్యలక్ష్మి, కాసరగడ్డ సీతమ్మ, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, సొసైటీల అధ్యక్షులు, మహిళా సమాఖ్యల అధ్యక్షురాలు, మాజీప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి విశేష కృషి



తోటరావులపాడులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

చందర్లపాడు(నందిగామటౌన్): గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం ద్వారా గ్రామీణాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం కృషిచేస్తోందని నందిగామ డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. చందర్లపాడు మండలం తోటరావులపాడులో శుక్రవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడతోపాటు సంక్షేమ పథకాల అమలుతేదీలతో కూడిన క్యాలెండర్‌ను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ గతంలో కనీస వసతులు లేక కునారిల్లిన గ్రామాలు నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను నిర్మించడంతోపాటు అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండి రానున్న ఎన్నికల్లో భారీ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ములకలపల్లి లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ములకలపల్లి కృష్ణమోహన్, వైఎస్‌ఎన్ ప్రసాద్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, మాలేశ్వరరావు, నాయకులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ప్రభుత్వ సాయం



రూ.3లక్షల చెక్కును అందజేస్తున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

జగ్గయ్యపేట అర్బన్ : జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండల గ్రామమైన కొణతమాత్మకూరుకు చెందిన మట్కాల సాంబశివరావు ఇటీవల మృతిచెందడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆయన కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం రూ.3లక్షలను ఆర్థికసాయంగా మంజూరు చేసింది. బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన విషయాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.3లక్షలను ఆర్థికసాయంగా మంజూరు చేశారు. ఈ మేరకు రూ.3లక్షల చెక్కును స్థానిక బి.కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉదయభాను, పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ కలిసి బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, సర్పంచ్ మేడా కోటేశ్వరరావు, జెడ్పీటీసీ గాదెల బాబు, పార్టీ పేట అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సారా తయారు చేస్తే కఠినచర్యలు

చాట్రాయి: సారా తయారీ చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విశ్వనాథరావు తెలిపారు. సారా తయారీదారులకు సారా నిర్మూలనపై శుక్రవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారా తాగడం వల్ల చాలా మంది అనారోగ్యానికి గురై చనిపోతున్నారన్నారు. సారా తయారీని నిర్మూలించాలని కోరారు. అనంతరం ఎనిమిది మంది సారా తయారీదారులను నూజివీడు ఎక్సైజ్ ఎస్సై మురళీధర్ తహసీల్దార్ కోర్టులో బైండోవర్ చేశారు.

పేదలకు మెరుగైన విద్య, వైద్యం

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



అంబారుపేటలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



ముక్త్యాలలో మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ రమేష్‌బాబు, నాయకులు, అధికారులు

నందిగామ టౌన్: పేదలకు మెరుగైన విద్య, వైద్య సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. అంబారుపేటలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనివ్వడంతో పాటు వైద్యరంగంలో సంచలనాత్మక నిర్ణయాలకు నాంది పలికారన్నారు. ప్రభుత్వాస్పత్రులను సైతం కార్పొరేట్ ఆస్పత్రుల మాదిరిగా ఆధునీకరించి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారన్నారు. మెడికల్ కళాశాలలను సైతం విరివిగా ఏర్పాటు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డియేనన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి వేలకు వేలు ఫీజులు చెల్లించే పని లేకుండా మన గ్రామంలో ఇంటి వద్దనే నాణ్యమైన ఉచిత వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నిరుపేదల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి రోగులకు మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ ఐలపోగు రమ, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, వైస్ ఎంపీపీ అన్నం పిచ్చయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గరికపాటి భాస్కరం, ఐలపోగు రాంబాబు, నెలకుదిటి శివనాగేశ్వరరావు, పలువురు నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వైద్యారోగ్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

ముక్త్యాల(జగ్గయ్యపేట): జగనన్న ఆరోగ్య సురక్ష శిబి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రమేష్‌బాబు కోరారు. ముక్త్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 500 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అస్మతున్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ షావుద్దీన్, చింతలపూడి వెంకట నర్సయ్య, దాది బ్రహ్మం, మచ్చా బ్రహ్మం, వైద్యాధికారులు ప్రియాంక, కీర్తిరెడ్డి, ప్రశాంత్, తేజోరామ్, స్రవంతి, అనిల్‌కుమార్, కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల పరిశీలన

చాట్రాయి: చాట్రాయి గ్రామంలోని 34 మంది దళితులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ శుక్రవారం పరిశీలించారు. పిత్రార్జిత భూములు సాగు చేసుకుంటున్నామని వాటికి పట్టాలు ఇవ్వాలని సాగుదారులు దరఖాస్తులు చేసుకున్నారు. రికార్డులు పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని సబ్‌కలెక్టర్ తెలిపారు.